ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పరవాడ : మండలంలో పలు చోట్ల హనుమాన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పరవాడ సినిమా హాల్, సబ్ స్టేషన్, ఇ.భోనంగి, లంకెలపాలెం కూడళ్లలో గల ఆంజనేయ స్వామి ఆలయాల్లో వైభవంగా వేడుకలు జరిగాయి. స్వామి వారికి ఉదయం విశేష అభిషేక పూజలతోపాటు పంచకుండాత్మక హనుమాత్ కవచహవనం పూజలు, యజ్ఞాలను నిర్వహించారు. ఈ పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మీ, నాయకులు పైల శ్రీనివాసరావు, చుక్క రామునాయుడు, పైల అప్పలనాయుడు, బొద్దపు అయ్యబాబు, అట్టా సన్యాసప్పారావు, చందక మురళి తదితరులు పాల్గొన్నారు.

సజావుగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించాలి

రిటర్నింగ్, పోలీస్ అధికారులను ఆదేశించిన కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. ఎ.మల్లికార్జున, పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : సార్వత్రిక ఎన్నికలలో తుదిఘట్టమైన ఓట్ల లెక్కింపు ప్రకియ ఈ నెల 4వ తేదీన ఆంధ్రా యూనివర్శిటీలో జరగనుందని, ఈ కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు కృషిచేయాలని కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డా.ఎ.మల్లికార్జున రిటర్నింగ్ అధికారులను, పోలీస్ అధికారులను కోరారు. జూన్ 4వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తిచేసినట్లు కలెక్టర్ తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు, చేపట్టవలసిన చర్యలు, భద్రతా ఏర్పాట్లపై రిటర్నింగ్ అధికారులు, పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్ తో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 4న జరగనున్న ఓట్ల లెక్కింపు సమయంలో రిటర్నింగ్ అధికారులు, పోలీస్ అధికారులు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్ట్రాంగ్ రూము నుంచి బ్యాలెట్ బాక్సులను పొందిన నాటి నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగిసేవరకు అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రతి విషయం కేంద్ర ఎన్నికల సంఘం మార్గనిర్దేశాలకు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు భద్రతలో భాగంగా పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు ప్రతి శాసనసభ నియోజకవర్గానికి ఒక ఏసీపిని నియమించినట్లు చెప్పారు. కావున పోలీస్ అధికారులు ముందుగానే వారి నియోజకవర్గం ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించు కోవాలని సూచించారు. పార్లమెంట్ నియోజకవర్గంకు 104 టేబుళ్ళు, శాసనసభ నియోజకవర్గాలకు 98 టేబుళ్ళు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ప్రతి కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లతో పాటు మైక్రో అబ్జర్వర్ ఉంటారని కలెక్టర్ స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రం వద్దకు కేంద్ర ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారులు జారీచేసిన గుర్తింపు కార్డులు పొందిన వారికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. రాజకీయ పక్షాల ఏజెంట్లు ఒకసారి కేంద్రంలోకి వచ్చిన పిదప కౌంటింగ్ ముగిసే వరకు బయటకు వెళ్లేందుకు అవకాశం లేదని, ఇతరత్రా కారణాల దృష్ట్యా వెలుపలకు వెళితే మరలా వచ్చే అవకాశం లేదని కలెక్టర్ తేల్చిచెప్పారు. అలాగే ఒక నియోజకవర్గ ప్రతినిధి మరో నియోజకవర్గంకు వెళ్లేందుకు అవకాశం ఉండబోదని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఏజెంట్లకు కూడా ఇదే వర్తిస్తుందని చెప్పారు. ఆర్.ఓలు జారీచేసే గుర్తింపు కార్డులపై స్వయంగా సంతకం చేసి ఉండాలని,అంతేగాని ఫ్యాక్స్ మెయిల్స్ వంటివి వేయరాదని, ఇప్పటికే అటువంటివి జారీచేసి ఉన్నట్లయితే, అటువంటి వాటిని రద్దు చేసి, కొత్త గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని సూచించారు. గడువులోగా వచ్చిన పోస్టల్ బ్యాలెట్లను స్ట్రాంగ్ రూము లలో భద్రపరచడం జరిగిందని, అలాగే రోజువారీ వచ్చిన పోస్టల్ బ్యాలెట్లతో పాటు కౌంటింగ్ ప్రక్రియ ముందు వరకు వచ్చిన పోస్టల్ బ్యాలెట్లను కూడా పరిగణలోకి తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసినట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూములను పోలీస్ అధికారులతో కలిసి ప్రతి రోజూ సందర్శిస్తున్నామని అన్నారు. అలాగే అన్ని నియోజక వర్గాలకు సంబందించిన కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తయి నట్లు, రిటర్నింగ్ అధికారులు కూడా ధ్రువీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నెల 4న కౌంటింగ్ దృష్ట్యా 3వ తేదీ అర్ధరాత్రి నుంచి 4వ తేదీ అర్ధరాత్రి వరకు మద్యం దుకాణాలు మూసిఉంచాలని పోలీస్ కమిషనర్ ను కోరారు.అనంతరం ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబందించిన పలు అంశాలపై ఆర్.ఓలకు, పోలీస్ అధికారులకు కలెక్టర్ వివరించారు. పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు. స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కౌంటింగ్ కోసం కూడా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేశామన్నారు. ఏ.యులో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటుచేయాలని, బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా బందోబస్తు నిర్వహించాలని అన్నారు. కౌంటింగ్ కోసం భద్రత, బ్యారికేడింగ్ ఏర్పాట్లు ముందుగానే పరిశీలించుకొని, నిరంతరం నిఘా ఉంచాలన్నారు. కౌంటింగ్ ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ, అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, రిటర్నింగ్ అధికారులు డి.హుస్సేన్ సాహెబ్,డి.అఖిల ఎస్.భాస్కర్ రెడ్డి, టి.సీతారామమూర్తి, డి.లక్ష్మారెడ్డి, పి.శేషశైలజ, ఏపీఎస్పి, సిఆర్పిఎఫ్, ఏడీసీపీలు, ఏసీపీలు,తదితరులు పాల్గొన్నారు.

జై జవాన్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - ఆనందపురం : విజయనగరం జిల్లా సవరవల్లి గ్రామానికి చెందిన బాడితబోయిన సాయి గణేష్ కి(5) ఒక సంవత్సర కాలంగా క్యాన్సర్ వ్యాధి తో బాధపడుతున్నాడు సాయి గణేష్ విశాఖ పట్నంలో ఒమేగా హాస్పిటల్లో చికిత్స పొందు తున్నాడు తల్లిదండ్రులు బాడిత బోయిన రాంబాబు సన్యాసమ్మ నిరుపేద కుటుంబం వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక స్తోమత లేక కొన్ని మాధ్యమాలలో సమాచారాన్ని అందించారు విషయం తెలుసుకున్న ఆనందపురం గ్రామంలో ఉన్న జై జవాన్ ఫౌండేషన్ ని సాయం చేయమని కోరగా వెంటనే జై జవాన్ ఫౌండేషన్ సభ్యులు స్పందించి ఫేస్బుక్ వాట్సప్లో అబ్బాయి సంబంధించి పోస్టులు చేసి ఫోన్ పే ద్వారా 28, వేల రూపాయలు స్వీకరించడం జరిగింది ఇందులో భాగంగా ఆనందపురం జడ్పీహెచ్ఎస్ స్కూల్ 2007 బ్యాచ్ తరుపున కోటేశ్వరరావు 5 వేల రూపాయలు ,416 బ్యాచ్ సిఆర్పిఎఫ్ జవాన్లు 5వేలు రూపాయలు సహాయం చేయడం జరిగింది ఈ జై జవాన్ ఫౌండేషన్ ద్వారా హాస్పిటల్లో వాళ్ల తల్లిదండ్రులకు అందజేశారు ఫౌండేషన్ అధ్యక్షులు కుప్ప రాజశేఖర్ మాట్లాడుతూ సాయి గణేష్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు అని వాల తల్లి దండ్రులు చెప్పినా వెంటనే మా ఫౌండేషన్ ద్వారా పోస్ట్ పెట్టిన వెంటనే పోస్ట్ చూసి స్పందించిన ప్రతి ఒక్క రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై జవాన్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ముడసల శ్రీను ,సెక్రటరీ ముడసల కార్తీక్ ,జనరల్ సెక్రెటరీ ఇమంది శ్రీనివాసరావు, కోశాధికారి కుప్ప రామలక్ష్మి .కుప్ప శ్రీను. కుప్ప అప్పారావు. శ్రీను.చిరంజీవి రాము. గణేష్. ఆనంద్. రాజు వంశి. బంగార్రాజు పాల్గొనడం జరిగింది.

ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా హనుమజ్జయంతి

విశాలాంధ్ర - కొమ్మది : చంద్రంపాలెం శ్రీ దుర్గాలమ్మ ఆలయ ఆవరణలో ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా హనుమజ్జయంతి, సందర్భంగా, మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో క్షేత్ర పాలకునిగా ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో అన్న సందర్భంగా ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, హరిస్వామిలు పంచముఖ ఆంజనేయ స్వామి వారికి తెల్లవారు నిత్య అర్చనలతో ప్రారబించి పంచామృత సుగంధ జాలాభిషేకం జరిపి అనంతరం పంచముఖ ఆంజనేయ స్వామి వారికి లిచెర్రీపళాలు, తులసి మాలలు, వడ మాలలతో ప్రత్యేకలి అలంకరణలి చేసి తమలార్చన, సింధూరార్చన, పుష్ప అర్చన మొదలగు ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిపి తీర్థ ప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు , మరియు ఆలయానికి వచ్చిన భక్తులచే సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణం చేసారు, విశాఖ వాస్తవ్యులు పార్వతీశం గారి దంపతులు మరియు భక్తులు సహకారంతో 200 మంది పేదలకు అన్నదానం చేయడం జరిగింది, అదే విధంగా భక్తులు ఏర్పాటు చేసిన పులిహోర, చక్ర పొంగలి, అప్పాలు మొదలగు ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మశాలి ఆత్మీయ సేవా సంఘం పి.యం.పాలెం పప్పు సత్య రామస్వామి సహకారంతో చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యకమములో శ్రీ దుర్గాలమ్మ ఆలయ ధర్మకర్త పిల్లా చంద్రశేఖర్, అధ్యక్షులు పిల్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు పి.వి.జి.అప్పారావు సెక్రటరీ నాగోతి తాతారావు, పిల్లా శ్రీనివాసరావు, పిల్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పిల్లా రమణ, పిల్లా రాజు, దుక్క వరం, బోగవిల్లి రాము, పొట్నూరి హరికృష్ణ, చంద్రంపాలెం గ్రామ పెద్దలు పిల్లా శ్రీనివాసరావు, పిల్లా సత్యన్నారాయణ, జగుపిల్లి నాని, బోగవిల్లి నాని,ముఖ్య సభ్యులు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిల్లా వెంకటరమణ, జగుపిల్లి అప్పారావు, పిల్లా అప్పన్న, మానం వెంకటరావు, మానం శ్రీను, గరె రామారావు, రాంపిల్ల శ్రీను, సుందర శ్రీను, దుక్క అప్పారావు, పిల్లా పాత్రుడు, పోతిన రాంబాబు, పద్మశాలి ఆత్మీయ సేవా సంఘం సభ్యులు కె.వి.నాగేశ్వరరావు, పి.నాగేశ్వరరావు, ఇమంది నాగేశ్వరరావు, కె.శ్రీరాములు, యం. నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు..

దివ్యాంగ విద్యార్థులు ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - ఆనందపురం : దివ్యాంగులందరూ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ అందిస్తున్న పలు సేవలను సద్వినియో పరుచు కోవాలని జిల్లా సహిత విద్యా విభాగము సమన్వయ కర్త బి .గీత పేర్కొన్నారు. సమగ్ర శిక్ష విశాఖపట్నం సహిత విద్యా విభాగం 2024-2025 విద్యా సంవత్సరం ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు మరియు నమోదు కార్యక్రమం లో భాగంగా ఆనందపురం మండలం సహిత విద్యా విభాగం ఉపాధ్యాయులు కలమట శ్రీనివాస్ రావు, ఐ.నాగమణి చేస్తున్న గుర్తింపు కార్యక్రమానికి పర్యవేక్షణకు జిల్లా సహిత విద్యా విభాగం సమన్వయకర్త బి.గీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులందరును పాఠశాల లో నమోదు చేయాలని వారిని మండల భవిత కేంద్రంలో ప్రభుత్వం అందచేస్తున్న ఫిసియోథెరపీ, ట్రాన్స్ పోర్ట్, ఎస్కార్ట్, గర్ల్స్ స్టైఫెండ్, మరియు వీల్ చైర్స్, ట్రై సైకిల్, వినికిడి పరికరాలు, ఎమ్మార్ కిట్స్, ఇంటి వద్దనే విద్య వంటి వివిధ సేవలుపొందగలరని తెలియజేశారు. తల్లిదండ్రులు దివ్యాంగ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి భవిత కేంద్రంకు పంపించాలని కోరారు.

స్టీలు ప్లాంట్ హెచ్ఆర్ విభాగంలో సూర్యనారాయణ సేవలు అమోఘం

విశాలాంధ్ర - పెదగంట్యాడ : విశాఖపట్నం స్టీలు ప్లాంట్ హెచ్ఆర్ విభాగంలో అడ్మిన్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తు ఉద్యోగ విరమణ నాదెళ్ల సూర్య నారాయణ స్టీలు ప్లాంట్ కి విధినిర్వహణ లో అద్భుతమైన సేవలు అందించి మెరుగైన ఫలితాలు ఇచ్చారని (జిఎంహెచ్ఆర్) కె.సంజీవరావు సూర్యనారాయణ సేవలను కొని యాడారు. ఈడీ సమావేశ మందిరం లో జరిగిన కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. కార్మిక నాయకులు యేల్లేటి శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో హెచ్ ఆర్ ఒప్పంద కార్మిక విభాగం లో కార్మికుల సమస్యలును గత 27 సంవత్సరాలు గా సమస్యలను పరిష్కరించిన ఘనత సూర్యనారాయణ గారికే దక్కుతుందన్నారు. భవిష్యత్తులో స్టీలు ప్లాంట్ కీ ఎటువంటి సేవలు అత్యవసరంగా అందించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో హెచ్ ఆర్ మహిళ అధికారులు ప్రియాంక పాతక్, మధు బిందు, టిఎన్టియుసి నాయకులు ఉప్పిలి రామకృష్ణ సూర్యనారాయణ సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 40వ వార్డు ఏకేసి కాలనీ రామాలయంలో శ్రీరామ భక్తుడు భక్త హనుమాన్ జయంతి ఉత్సవాలలో భాగంగా కోరుకొండ శ్రీను ఆధ్వర్యంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆంజనేయస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాల ఆయురారోగ్యాల అష్టైశ్వర్యాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంటా వర్మ, దండి శ్యామ్, ముమ్మిన సూకరాజు, సందక గోవింద, కోరుకొండ నాని, మహిళలు తదితరులు పాల్గొన్నారు. మరియు 40వ వార్డు పరిధి కాకరలోవ బొబ్బిలి వీధిలో హనుమాన్ జయంతిలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నసంతర్పణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రమణ నాయుడు, కామేష్, తిరుపతి, సర్వేశ్వరరావు మరియు కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

ఎన్.శ్రీరామ్ మూర్తికి ఘనంగా పదవీ విరమణ వీడ్కోలు

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీ పిఎసిఎస్ లో క్లర్క్ గా ఉద్యోగం చేస్తున్న ఎన్ శ్రీరామ్ మూర్తి కు పిఎసిఎస్ అధ్యక్షుడు అమ్జూరి అప్పారావు, సహకార సంస్థ మేనేజర్ వెంకట అప్పా రావు, ఫీల్డ్ ఆఫీసర్ వేణుగోపాల్, సెక్రటరీ టి.సన్యాసి రావు, ఎక్స్ సర్పంచ్ పల్లి మహేష్ ఘనంగా శ్రీరామ్ మూర్తికి పదవీ విరమణ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అంజూర అప్పారావు మాట్లాడుతూ శ్రీరామ్ మూర్తి తన కెరియర్ మొత్తంలో సహకార సంస్థకు ఎంతో అంకితభావంతో నిష్పక్షపాతంగా పనిచేశారని సంస్థ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించారు అన్నారు. అనంతరం గ్రామంలో పెద్దలు, నాయకులు శ్రీరామ్ మూర్తిని ఎంతో ఘనంగా సత్కరించారు.

జర్నలిస్టు కిషోర్‌ను పరామర్శించిన డిప్యూటీ మేయర్ జియాని

విశాలాంధ్ర - పెందుర్తి : రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వేపగుంట జర్నలిస్ట్ కిషోర్‌ను జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్ శనివారం ఉదయం పరామర్శించారు. మే 13న ఎన్నికల విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న కిషోర్ కుమార్ ద్విచక్ర వాహనంపై నుండి కింద పడిపోయారు. ఈ ఘటనలో ఆయన కాలుకి ఫ్రాక్చర్ అయింది. ఇప్పటివరకు ఇంటి వద్ద చికిత్స పొందుతున్న కిషోర్ వైద్యుల సలహా మేరకు నగరంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న డిప్యూటీ మేయర్ శ్రీధర్ ఆసుపత్రికి వెళ్లి కిషోర్ ను పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. అన్ని విధాలుగా అండగా ఉంటానని కిషోర్ కు హామీ ఇచ్చారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపి అభ్యర్థి శ్రీభరత్

విశాలాంధ్ర - పీఎం.పాలేం : జివిఎంసి ఆరో వార్డు పరిధి పిఎం పాలెం రామాలయం సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు ఆలయ ధర్మకర్త కె.రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా టిడిపి విశాఖ ఎంపి అభ్యర్థి శ్రీ భరత్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదే విధంగా ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన అన్న సంతర్పణ కార్యక్రమంలో ఆయన పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు.అదే విధంగా ఉదయం నుండి సాయంత్రం వరకు అనేక రకాల ప్రత్యేక పూజలు నిర్వహించి హెూమాలు చేపట్టారు.దాదాపుగా మూడు వేల మందికి పైగా అన్నదానం చేపట్టారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె వి ఆర్ క్యాటరింగ్ అధినేత టిడిపి జిల్లా పార్లమెంటరీ తెలుగు యువత ఉపాధ్యక్షులు గారె గురునాథ్,ఆరో వార్డు టిడిపి అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్,జనసేన జిల్లా నాయకులు ఇ ఎన్ ఎస్ చంద్ర రావు,జనసేన ఆరో వార్డు అధ్యక్షుడు సంతోష్ నాయుడు, బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా వీఓఏ అక్రమాలపై ఏపిఎంకు ఫిర్యాదు

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీ ఏనుగుపాలెం గ్రామానికి చెందిన డ్వాక్రా వివోఏ పాలవలస సంతోషి పలు అక్రమాలకు పాల్పడు తున్నట్లు ఏనుగుపాలెం గ్రామస్తులు పలువురు శుక్రవారం ఏపిఎం కు ఫిర్యాదు చేయడం జరిగినది. వివరాలు ఇలా ఉన్నాయి ఏనుగుపాలెం గ్రామస్తులు పలువురు అదే గ్రామానికి చెందిన డ్వాక్రా సంఘాల ప్రతినిధి అయినటువంటి వివో ఏ పాలవలస సంతోషి డ్వాక్రా సంఘాల విషయంలో లావాదేవీలు విషయంలో పలు అక్రమాలకు పాల్పడుతున్నట్లు, డ్వాక్రా మహిళలు తన వద్దకు డ్వాక్రా అవసరం నిమిత్తమై వచ్చినట్లయితే వారితో పలు విధాలుగా డిమాండ్ చేస్తున్నట్లు వాళ్లు ఫిర్యాదులు లో పేర్కొన్నారు. డ్వాక్రా గ్రూపుల నుంచి ప్రతి ఒక వ్యక్తికి 50,000 సుమారు అందినట్లయితే వారి వద్ద నుంచి వెయ్యి రూపాయలు అంతకుమించి ఇంకా ఎక్కువ డబ్బులు అందినట్లు అయితే డిమాండ్ ఇంకా ఎక్కువ చేస్తున్నట్లు వారు ఫిర్యాదులు పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలు ను సంతకాల కోసం ఆమె ఇంటి వద్దకు పిలిపించుకొని కాలయాపన చేస్తూ ఇబ్బంది పెడుతుందని తను డిమాండ్ చేసినంత డబ్బులు ఇవ్వనట్లయితే కొందరి ఖాతాలను బ్లాక్ చేయిస్తుందని వారు ఫిర్యాదులు పేర్కొన్నారు. ఆమెపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఏనుగుపాలెం గ్రామస్తులు ఏపీఎం ను కోరడం జరిగినది.

భక్తి ప్రపత్తులతో హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పెందుర్తి : హనుమాన్ జయంతి వేడుకలు పెందుర్తి మండలంలో శనివారం అత్యంత భక్తితో జరిగాయి. పల్లెలు పట్టణాల్లోని ఆంజనేయుని ఆలయాలు తెల్లవారుజాము నుండే భక్తులతో కిటకిటలాడాయి. ఆయా ఆలయాల వద్ద అర్చకులు స్వామివారికి హెూమం జపాదులు నిర్వహించగా, పలుచోట్ల నిర్వాహకులు భారీ అన్న సమారాధనలు నిర్వహించారు. పినగాడి గ్రామం శివారు విస్తం కాలేజీ వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ సీనియర్ నాయకులు స్థానిక సర్పంచ్ బయల పూడి భగవాన్ జయరాం వెంకటలక్ష్మి దంపతులు హాజరై స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సుమారు 3000 మందికి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నం రెడ్డి శ్రీరాములు, బాదిరెడ్డి కృష్ణ పాల్గొన్నారు.

ముగిసిన హనుమజ్జయంతి వేడుకలు

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్ర పాలకుడు మెట్ల మార్గంలో ఉన్న ఆంజనేయ స్వామి వారి హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా ముగిసాయి. మే 30న ప్రారంభం ఆయిన ఈ వేడుకలు జూన్ 1, శనివారం పూర్ణాహుతి కార్యక్రమంతో కార్యనిర్వహణాధికారి ఎస్ శ్రీనివాసమూర్తి దంపతులు సమక్షంలో వేడుకలు ఘనంగా ముగిసాయి. ఉత్సవాలు మొదలైన రోజు నుంచి ముగిసే వరకు కింది స్థాయి సిబ్బందిని సమన్వయం చేస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పని చేసిన అర్చక స్వాములు బృందానికి, ఆలయ ఏఈవో ఆనంద్ కుమార్ తో పాటు పలువురు సిబ్బందికి ప్రత్యేకంగా ఈఓ అభినందించారు. పిదప భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మహా అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలంలోని తర్లువాడ పంచాయతీ పరిధిలో ఎస్సీ కాలనీలో హనుమాన్ జయంతి సందర్భంగా మహా. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు మండల పరిషత్ అధ్యక్షురాలు మజ్జి శారదా ప్రియాంక వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం సుమారు 2000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మజ్జి ప్రదీప్, సుఖీభవ మెడికల్ అధినేత కోరాడ ఆదినారాయణ, కోరాడ కన్నయ్య పిల్లా. నరిసింగ రావు, మాజీ ఎంపీటీసీ రెల్లి సూరిబాబు పల్లె రమణ నాయుకులు యవకులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర - మల్కాపురం : ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వారానికి ఒకరోజు స్వచ్ఛభారత్ డే గా పాటించాలని మల్కాపురం శాఖా గ్రంథాలయాధికారి వి. అజయ్ కుమార్ అన్నారు. స్థానిక మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆయన శనివారం శ్రమదానం నిర్వహించి విద్యార్థులతో కలిసి పరిసరాలను, పుస్తకాలను శుభ్రపరిచారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తి గేయాలను సాధన చేశారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత కె.సత్తిరాజు స్థానిక పాఠకులు, చిన్నారులు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE FAMILY JUDGE CUM THE V ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM

I.A.139/2024 in F.C.O.P.408/2019

Between:

Sri Mudunury Venu Gopala Raju ...Petitioner/Respondent

And

Smt. Mudunury (Ganapathiraju) Prathima ...Respondent/Petitioner

NOTICE

To, **Respondent :**

Smt. Mudunury (Ganapathiraju) Prathima,
W/o. Sri Mudunury Venu Gopala Raju,
D/o. G. Ramakrishna Varma,
Aged 35 years, R/at D.No.38/10,
FF-2,Sai Lakshmi Gardens,
Chanakyapuri Layout,
Opp: Cricket Stadium, P.M. Palem,
Visakhapatnam-530041.

Please take notice that the petitioner/ respondent has filed the above I.A. against you. You are therefore required to appear in person or through duly instructed Advocate/ Pleader at **10:30 A.M.** on **20-06-2024** in the above Court to answer all material questions, and in case of your failure to do so, the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)

M. SIVA RAMA KRISHNA,
Advocate
Visakhapatnam, Cell: 9848312439.

IN THE HON'BLE COURT OF THE FAMILY JUDGE CUM THE V ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM

I.A.140/2024 in F.C.O.P.408/2019

Between:

Sri Mudunury Venu Gopala Raju ...Petitioner/Respondent

And

Smt. Mudunury (Ganapathiraju) Prathima ...Respondent/Petitioner

NOTICE

To, **Respondent :**

Smt. Mudunury (Ganapathiraju) Prathima,
W/o. Sri Mudunury Venu Gopala Raju,
D/o. G. Ramakrishna Varma,
Aged 35 years, R/at D.No.38/10,
FF-2,Sai Lakshmi Gardens,
Chanakyapuri Layout,
Opp: Cricket Stadium, P.M. Palem,
Visakhapatnam-530041.

Please take notice that the petitioner/ respondent has filed the above I.A. against you. You are therefore required to appear in person or through duly instructed Advocate/ Pleader at **10:30 A.M.** on **20-06-2024** in the above Court to answer all material questions, and in case of your failure to do so, the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)

M. SIVA RAMA KRISHNA,
Advocate
Visakhapatnam, Cell: 9848312439.